
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



## కట్టమైసమ్మ ఆలయం చుట్టూ సిసి రోడ్డు



సిసిరోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని కట్ట మైసమ్మ దేవాలయం చుట్టూ ఆదివారం సీసీ రోడ్డు పనులను చేపట్టారు. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రెడ్డి ట్రస్టు ద్వారా లక్ష రుపాయల వ్యయంతో కొబ్బరికాయలు కొట్టి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. పాఠశాలలు, దేవాలయాల అభివృద్ధికి వైఎస్ రెడ్డి ట్రస్టు ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఎంపిటిసి నిరుడి రామారావు, ఉపసర్పంచ్ కట్ట సత్యానారాయణగౌడ్, వార్డుసభ్యులు ప్రభాకర్, హరీష్, కృష్ణగౌడ్, నాయకులు శ్రీనివాస్, బాలుయాదవ్, హరివర్ధన్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సత్తయ్య, జంగయ్య, లింగం, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## న్యాయం జరిగే వరకు పోరాడుతాం



నిరసన తెలుపుతున్న భూనిర్వాసితులు

**షాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** న్యాయం జరిగే వరకు పోరాడుతామని చందన్‌వెల్లి భూనిర్వాసితులు తెలిపారు. భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన ఆదివారం 177వ రోజుకు చేరింది. ఈసందర్భంగా భూనిర్వాసితులు మాట్లాడుతూ.... ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు, సభ్యులు అనంతం, రాంబాబుగౌడ్, భూషణ్, నర్సింలు, ఎల్లేష్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఘట్టుమైసమ్మ జాతర

## జనసంద్రంగా ఘట్‌కేసర్ - అమ్మవారిని దర్శించుకున్న మల్లారెడ్డి, ఎమ్మెల్యే ఈటల



ఘట్‌కేసర్‌లో ఘట్టుమైసమ్మతల్లి జాతరలో పాల్గొన్న భక్తులు (తల్లిని దర్శించుకున్న శరత్‌చంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి)

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో ఆదివారం శ్రీఘట్టుమైసమ్మ జాతర ఘనంగా జరిగింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో మైసమ్మగుట్ట ప్రాంతం జనసంద్రంగా మారింది. మైసమ్మ తల్లి దర్శనానికి ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు బారులు తీరారు. ప్రతియేటా సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే ఆదివారం ఘట్టుమైసమ్మ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిలు మైసమ్మతల్లిని దర్శించుకొని పూజలు చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, పోచారం చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డితో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ ఈఓ భాగ్యలక్ష్మిని వారిని శాలువాలతో సన్మానించారు. దేవాదాయశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది అమ్మవారి జాతరకు తగిన ఏర్పాట్లు చేశారు. జాతరలో మంచి నీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్యం తదితర సౌకర్యాలు కల్పించి భక్తులకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిరంతరం శ్రమించి తగిన ఏర్పాట్లు చేశారు. దేవాలయానికి రంగులు వేసివిద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు మెట్లపైన క్యూలైనులో బారికేడ్లు ఏర్పాటు చేసి దర్శనానికి రాను పోను వరుసలు చేశారు. కొండపైన ముగ్గురు అమ్మవార్లు గట్టుమైసమ్మ, మహంకాళీ, కరకాళమ్మలకు బోనాలు సమర్పించడానికి ఉదయం నుంచే మహిళలు బారులు తీరారు. జాతరలో ప్రధాన ఘట్టమైన రంగం కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, భక్తులు పాల్గొని నిలబడి తిలకించారు. రంగంలో అమ్మవారి భక్తుడు మైసమ్మతల్లి పూకంతో భవిష్యవాణి వినిపించారు. రంగం ఘట్టం వద్ద ఏలాంటి గొడవలు జరగకుండా సీఐ అశోక్‌రెడ్డి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. రంగం అనంతరం బలిగంపను ఊరేగించగా యువకులు పోటిపడి నైవేధ్యాన్ని దక్కించుకొని తమ పోలాలలో చల్లుకున్నారు. ఘట్‌కేసర్, బొక్కోనిగూడ, శివారెడ్డిగూడ, ఘణాపూర్ తదితర గ్రామాల భక్తులు బోనాలను డప్పుశబ్దాలు, శివసత్తుల పూనకాల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. ఘట్‌కేసర్ మండలం నుంచే కాక హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ, మేడ్చల్ జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు జాతరకు వచ్చారు. గుట్టపైన పరిసరాల్లో పోలీసులు 12 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జాతర బందోబస్తును టీవీల ద్వారా పరిశీలించారు. మల్కాజ్‌గిరి ఏసీపీ నరేశ్‌రెడ్డి పర్యవేక్షణలో ఆలయం వద్ద పోలీస్ కేంద్రంలో ఉండి బందోబస్తును పర్యవేక్షించారు. జాతరకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన మంత్రి మల్లారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులను దేవాదాయశాఖ వేదికపై ఈఓ భాగ్యలక్ష్మి సన్మానించారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి, ఉత్సవం నిర్వహణ కోసం పెద్ద సంఖ్యలో దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందజేశారు. జాతర సందర్భంగా కుశాయిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్‌యాదవ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ విభాగం పోలీసులు చౌరస్తాలో ఉండి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించారు. నిశిజ వెంచర్ పక్కన ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు. జాతరలో కౌండిన్య యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తులకు మంచినీరు, నీటిప్యాకెట్లు పంపిణీ చేశారు. వైద్యఆరోగ్య సిబ్బంది వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. పలు గ్రామాల నుంచి సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు, వార్డుసభ్యులు, ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకొని వెళ్లారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఘట్‌కేసర్ మాజీ ఎంపిపిలు బండారి దాసుగౌడ్, బండారి శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కొమ్మిడి శోభారాణి, కీసరగుట్ట చైర్మన్ రమేశ్‌శర్మ, డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మిడి అనురాధ, కడుపోల్ల మల్లేశ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూరి వజ్రేశ్‌యాదవ్, బిజెపి మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంపల్లి మోహన్‌రెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, జిల్లా సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, సొసైటీ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, కాంగ్రెస్ మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు నాగులపల్లి రమేశ్, కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు గడ్డం మహేశ్, సగ్గు అనిత, మంకం రవి, కె.కరుణాకర్, ఉపసర్పంచ్ మాయ నరేశ్, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, బోనకూర్తి అర్జున్, దామోదర్‌రెడ్డి, ఆలయ మాజీ డైరక్టర్లు కె.పద్మారెడ్డి, బి.సరోజ, జంగారెడ్డి, లలిత, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బర్ల దేవేందర్, నాయకులు గొంగళ్ల బాలేశ్, బర్ల రాధాకృష్ణ, ఎం.ముత్యాలుయాదవ్, విష్ణువర్దన్‌రెడ్డి, లింగయాదవ్, మాధవరెడ్డి, హరిశంకర్, అండాలు, కమలమ్మ, విజయ్, జగన్మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, సురేశ్‌నాయక్, శ్యామ్‌కిరణ్, కార్తీక్, శరత్ పాల్గొన్నారు.



రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుతుకున్న కాంగ్రెస్ నాయకులు

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ నేతలు

**కొత్తూర్, జనవరి 22, ప్రభాతవార్త :** బిజినపల్లిలో నిర్వహిస్తున్న దళిత గిరిజన ఆత్మగౌరవ సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రే, వీర్లపల్లి శంకర్ ఆదేశానుసారం కొత్తూర్ మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. రేవంత్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు చుట్టుపక్కల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉచిత హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. స్వాగతం పలికిన వారిలో డీసీసీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, బాబర్‌ఖాన్, బాల్‌రాజ్‌గౌడ్, జె.నరసింహ, కృష్ణారెడ్డి, రాజు, శ్రీకాంత్‌రెడ్డి, రాందాస్‌నాయక్, అనంతయ్య, శ్రీనునాయక్, శేఖర్, బీసీసెల్, ఎస్టీసెల్, ఎస్సీసెల్ అధ్యక్షులు ఆంజనేయులు, కృష్ణ, మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరుల ఉన్నారు.

## పల్లె దవాఖాన ఏర్పాటుకు ఎమ్మెల్యే కృషి

**తలకొండపల్లి జనవరి22,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని అంతారం గ్రామ ప్రజలకు ,జూలపల్లి , వెంకటాపూర్ గ్రామాలకు ప్రజావైద్యశాల పల్లె దవాఖన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆయా గ్రామాల సర్పంచ్,గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావుతో మాట్లాడి అంతారం ,జూలపల్లి, వెంకటాపూర్ గ్రామాలకు పల్లె దవఖాన మంజూరు చేయించారు.వెల్జాల్,అంతారం,చుక్కాపూర్ పడకల్, చంద్రధన గ్రామాలకు మంజూరు చేశారు.ప్రతి దవాఖనకు ఒక ఎంబిబిఎస్ డాక్టర్ ,కవాల్సిన స్టాఫ్‌ని కూడా పంపిస్తానని హామి ఇచ్చారు.ఎమ్మెల్యే అంతారం గ్రామ ప్రజల తరుపున సర్పంచ్ వెంకటయ్య,రాములు యాదవ్,గ్రామ పెద్దలు,కార్యకర్తలు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటిసి నర్సింహా,చంద్రయ్య,శ్రీను,వెంకటయ్య,నరేష్ గౌడ్,శ్రీను, బాలస్వామి, కుమార్, యాదగిరి,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటా

ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



కమ్యూనిటీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

**పరిగి జనవరి22,ప్రభాతవార్త :** మున్సిపాలిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం పరిగి మున్సిపల్ పరిధిలోని 4వ.వార్డు వెంకటేశ్వర కాలనీలో నూతనంగా నర్మించ తలపెట్టిన కమ్యూనిటీ భవనం భూమిపూజ పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్,జిల్లా సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి,స్థానిక వార్డు కౌన్సిలర్ వారాల రవి,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుడిని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి



వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన జడ్పీచైర్‌పర్సన్, ఎంపీ, ఎమ్మెల్యే

**శంకర్‌పల్లి, జనవరి 22, ప్రభాతవార్త :** యువత వివేకానందుడిని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి తెలిపారు. గోపులారం గ్రామంలో ఆదివారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యతో కలిసి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ పొడవు శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.... వివేకానందుడు చూపిన బాట లోనే యువకులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వివేకానందుడు నేటి యువతకు మార్గదర్శకుడని ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలన్నారు. వివేకానందుడు భారతదేశంలోనే కాక ప్రపంచ దేశాలలో సైతం ఆయన తన ప్రత్యేకతను చాటుకున్న మహా వ్యక్తి అని పేర్కొన్నారు. వివేకానందుడు అప్పట్లోనే చికాగో నగరంలో జరిగిన ప్రపంచమహాసభలలో మన దేశ వైశిష్టం గురించి అనర్గళంగా మాట్లాడిన మహావ్యక్తి అని గుర్తు చేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ గోపులారం గ్రామంలో వివేకానందుడి విగ్రహాన్ని ఆవిష్కరింపజేయడం అభినందనీయమన్నారు. గోపులారం, పెద్ద మంగళారం గ్రామాల మధ్య మూసి వాగుపై మంజూరైన వంతెన నిర్మాణం పనులు త్వరలో ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, మహారాజ్‌పేట్ ఎంపీటీసీ మల్లమ్మ, శేఖయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, వైస్ చైర్మెన్ కురుమ వెంకటేష్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు మీర్జాగూడెం సర్పంచ్ రవీందర్‌గౌడ్, మహారాజ్‌పేట్ సర్పంచ్ దోసాడ నర్సింహ్మారెడ్డి, దోంతాన్‌పల్లి సర్పంచ్ అశ్వినిసుధాకర్, జన్వాడ ఎంపీటీసీ తలారి నాగేందర్, శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జోగు నర్సింహా, శంకర్‌పల్లి మున్సిపాలిటీ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాసుదేవ్, శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్యగౌడ్, శంకర్‌పల్లి మండల ఏపీవో నాగభూషణం, ఉపసర్పంచ్ బీమేష్, నాయకులు బయన్న, సామయ్య, వార్డు సభ్యులు, వివేకానంద యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున సురంగల్ రోడ్డా !



తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

**మొయినాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** ప్రమాదం అంచున సురంగల్ రోడ్డా ! అవునంటున్న స్దానిక గ్రామస్దులు, ప్రయాణికులు, కాంట్రాక్టార్ల నిర్లక్ష్యంతో మాకు ప్రమాదం పోంచి ఉందంటున్న స్దానికులు, ఇది తప్పని తిప్పలు అంటు మాగోస పట్టించు కోనే వాడు లేరంటున్న ప్రయాణికులు, మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ గ్రామం నుండి సురంగల్ గ్రామం వరకు బీటి రోడ్డు పనులు జరుగుతున్నాయి. అయితే ఇక్కడ గత సంవత్సరంలో రోడ్డు సాంక్షన్ అయినా, గత ఆరు మాసాల నుండి మొయినాబాద్ నుండి సురంగల్ రోడ్డు పనులను ప్రారంభించడానికి రోడ్డు గుండా ప్రయాణించే మిగితా గ్రామాల ప్రజలు రోడ్డు పైకి ఎక్కి దర్నాలు చేయాల్సి వచ్చింది. ఈ రోడ్డు అభివృద్ధి కోసం గ్రామస్దుల వత్తిడితో రోడ్డు పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్న ఏక్కడవేసిన గోంగడి అక్కడే ఉందంటున్నారు, రోడ్డును పూర్తిగా పెక్కిలించి తోవివేసారు. ప్రయాణికులు, గ్రామస్దులు మాట్లాడుతూ కంకరను వేసి రోడ్డుకు రెండు వైపుల మట్టి పోసి వదిలేసారు. ఈ రోడ్డు గుండా వెంకటాపూర్, శ్రీరామ్‌నగర్, సురంగల్ గ్రామస్దులు, రైతులు, పాల వ్యాపారులు, నిత్యం ప్రయాణిస్తున్నారు, అన్నింటికి మించి స్కూల్ విద్యార్దులు, కళాశాల, ప్రైవేట్ ఉద్యోగలకు మాత్రం రోజు చుక్కలు కనబడుతున్నాయి. రోడ్డు పనులు నెమ్మదిగా నిర్వహించడం ద్వార ఎక్కడి పనులు అక్కడ మిగిలిపోయి ఉన్నాయి. శుక్రవారం ఉదయం మండలంలోని ఓ ప్రయివేటు పాఠశాల బస్సు, మరియు ఎదురుగా వస్తున్నటువంటి అశోక్‌లీలాండ్ ఆటో ఎదురు పడడంతో రోడ్డు వెడల్పులేక రోడ్డుకు ఇరువైపుల మోరం మట్టి ఎత్తుగా ఉండడంతో స్కూల్ బస్సు మరియు ఆటో రోడ్డు పై ఒకదానిపై మరోక్కటి పడిపోయేట్టుగా ప్రమాదం తలేత్తింది. స్కూల్ బస్సులో విద్యార్దులు ఉన్న బస్సు తృటిలో ప్రమాదం తప్పింది, బస్సు, ఆటో ను స్దానికంగా రోడ్డు గుండ వెలుతున్నటుంటి ప్రయాణికుల సహయంతో పెద్దగా ప్రమాదం జరగకుండా ఆపగలిగామని లేదంటే ఎలాంటి ప్రమాదం జరిగి ఉండేదో ఉహించలేమన్నారు. ఎమైనా ఉహించని సంఘటనలు జరిగితే కాంట్రాక్టర్లు బాధ్యత వహిస్తారా అంటు ప్రశ్నిస్తున్నారు. కాని స్దానికులు ప్రయాణికులు రాత్రి అయితే చాలు, ప్రమాదం పోంచి వుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



మెగా జాబ్ ఫేయిర్ పోస్టర్‌ను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

**కొడంగల్,జనవరి 22ప్రభాతవార్త**

శ్రేయాన్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారి సౌజన్యంతో ఈనెల 29న కొడంగల్‌లో నిర్వహిస్తున్న మెగా జాబ్ ఫెయిర్(మేళా)2023ను నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు.ఆదివారం కొడంగల్ పట్టణంలో మెగా జాబ్ ఫేయిర్ పోస్టర్‌ను వారు విడుదల చేసి మాట్లాడారు.ఉన్నత చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు రాక పోవడంతో ఎంతో మంది నిరుద్యోగులు గత్యంతరం లేక వలసల బాట పడుతు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,అలాంటి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శ్రేయాన్ కన్సల్టెన్సీ సర్వీసెస్ వారు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను మెగా జాబ్ ఫేయిర్‌ను నిర్వహించేందుకు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈనెల 29న కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ.ఫంక్షన్‌హాల్‌లో మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అద్వర్యంలో నిర్వహించే మెగా జాబ్ ఫేయిర్ 2023లో 50 కంపెనీల్లో సుమారు 2000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.ఇందుకుగాను 10వ తరగతి నుంచి పీజీ విద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త, దాసప్పయాదవ్,లోకూర్తి జయతీర్థాచారి,కేవీ. రాజేందర్, కుమ్మరి మొగులయ్య,కాళప్ప తదితరులు పాల్గొన్నారు.

## అనాధ విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత

-టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్

**కొడంగల్,జనవరి 22ప్రభాతవార్త** తెలంగాణా విద్యావంతుల వేదిక,కెిసాన్‌బంధు అద్వర్యంలో విశ్రాంత ఉపాద్యాయులు గాజుల బస్వరాజు గారి సహకారంతో తల్లదండ్రులను కోల్పోయిన అనాథ విద్యార్దులకు టీవీవీ రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్,డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్‌ల చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందించి ఆసరగా నిలిచారు.ఆదివారం కొడంగల్ పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని టేకుల్‌కోడ్, ఐనాన్‌పల్లి, రేగడిమైలారంలతో పాటు కొడంగల్ పట్టణానికి చెందిన అక్షయ,అశ్విని, రాజు,గణేష్,శ్రావణి,వెన్నెల, వంశీ, సాహితీ, రోహిత్‌లకు రూ.25,000 నగదును అందించారు.ఈ సందర్భంగా రవీందర్‌గౌడ్ మాట్లాడుతు తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్దులు చదవుకు దూరం కాకుడదని,వివిధ కారణాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు,కరోనా విపత్కర పరిస్దితుల్లో కూడ కిసాన్‌బంధు వంటి ప్రముఖ సంస్దల సహకారంతో తమవంతు చేయూత అందిస్తు వారికి అండగా నిలుస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు గోపినాథ్,పృధ్వీసింగ్,వేణుగోపాల్, కరుణాకర్, అనిల్‌కుమార్, సులేమాన్, ముంబాపూర్ వెంకట్,విజయలక్ష్మీ,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



అనాధ విద్యార్దులకు ఆర్థిక సహయం అందిస్తున్న రవీందర్‌గౌడ్

## ఘనంగా రక్త మైసమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు, ప్రజా ప్రతినిధులు

**తాండూరు, జనవరి 22, ప్రభాతవార్త:** తాండూరు పట్టణం మర్రిచెట్టు కూడలిలో వెలసిన శ్రీ రక్త మైసమ్మ దేవాలయ జాతర ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. జాతర ఉత్సవాలలో భాగంగా ఉదయం నుంచే దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక అలంకరణతో పాటు పూజా కార్యక్రమం, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి జాతర ఉత్సవాలలో భాగంగా వివిధ ప్రాంతాలనుంచి మహిళలు ఆలయానికి బోనాలతో ఊరెగింపుగా తరలివచ్చారు. వైభవంగా బోనాల కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అదే విదంగా కోరిన కోర్కెలు నెరవేరాలని ఆలయం చుట్టు ప్రదక్షణలు చేశారు. అంతకుముందు ఆలయ కమిటి, భక్త బృదం ఆద్వర్యంలో అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. మరోవైపు మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తనయుడు రినీష్ రెడ్డితో పాటు పలువురు నేతలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో ఆలయ కమిటి ప్రతినిధులు భద్రు, శేఖర్, రవి, సురేష్, వెంకట్‌రావు, వివిద పార్టీల నేతలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వ్యాపారులు, భజన మండలి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## వైద్యచికిత్స కోసం రూ.1.50 లక్షలు ఎల్‌ఓసీ అందజేత

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్‌కు చెందిన ఉప్పరి లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈమేరకు ఆమెకు చికిత్స కోసం ఆర్థికసాయంగా రూ.1.50 లక్షలు శనివారం రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా 2వ వార్డు కౌన్సిలన్ కొమ్మగోని రమాదేవి అందజేశారు. ఘట్‌కేసర్‌లో జరిగే కరాటే చాంపియన్‌షిప్ పోటీలకు రావాలని మంత్రిని ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ కనపాల రాజేశ్, నాయకులు బొక్క విష్ణువర్దన్‌రెడ్డి, కరాటే మాస్టర్ సుధీర్, రవి, అభిమాన్‌లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులుగా నరేందర్‌గౌడ్

**తాండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** తాండూరు మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులుగా నరుకుల నరేందర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం బిఆర్ఎస్ కార్మిక విభాగం ఆద్వర్యంలో తాండూరు పట్టణంలోని గంజ్ అసోసియేషన్ హాల్‌లో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణయ్య, తాండూరు నియోజకవర్గ అధ్యక్షులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి సహకారంతో మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. త్వరలో తాండూరుకు ఈఎస్ఐ ఆసుపత్రి రానుందని పేర్కొన్నారు. అనంతరం తాండూరు మున్సిపల్ కార్మికుల సంఘం అధ్యక్షులుగా నరుకుల నరేందర్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఆయనతో పాటు 16మందితో కమిటీ సభ్యులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నరేందర్‌గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. త్వరలో కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నరేందర్‌గౌడ్

## ఘనంగా భద్రకాళీ వీరభద్రస్వామి కల్యాణ మహోత్సవం



స్వామి వారి కళ్యాణమహోత్సవాన్ని తిలకిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: శ్రీవీరభద్రస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మున్నూరు కాపు భవన్ ప్రాంగణంలో శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా కన్నుల పండువగా జరిగింది. ఈ వేడుకల్లో వేలాది మంది భక్తులు పాల్గొని స్వామి కళ్యాణాన్ని తిలకించారు. మహబూబాబాద్ జిల్లా కురివి గ్రామంలో వెలసిన శ్రీభద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయం నుంచి స్వామివారి ఉత్సవ మూర్తుల విగ్రహాలను తెప్పించి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఉదయం గవ్వాంత పూజలు, మూల మంత్ర సహిత రుద్రహవాహనము మహాపూర్ణాహుతి, కళ్యాణ విగ్రహాలకు విశేష స్నానం, ఎదుర్కోళ్ళు ఉత్సవం ఘనంగా జరిగింది. అనంతరం శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామి దివ్యకళ్యాణ మహోత్సవం జరిగింది. అనంతరం స్వామి శోభయాత్ర పురవీధుల్లో కొనసాగింది. ఈ కార్యక్రమాల్లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, కాచిగూడ కార్పొరేటర్ కన్నె ఉమారమేష్‌యాదవ్, సేవా సమితి అధ్యక్షుడు షాబాద్ వెంకటేశం, ప్రధాన కార్యదర్శి కాసుల వినోద్, శ్రీవీరభద్రస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ బాదావత్ రామునాయక్, కార్యనిర్వాణాధికారి శ్రావణపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి క్రమశిక్షణ గల నాయకున్ని కోల్పోయింది

### హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన హార్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

వెంపిాదీవట్నం, జనవరి 22, ప్రభాతవార్త : బీజేపీ పార్టీ ఒక క్రమశిక్షణ గల నాయకున్ని కోల్పోయిందని, ప్రజల ఆధరాభిమానాలు పొందిన వ్యక్తి నాయకులుగా రాణించగలుగుతా రని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. దివంగత నేత, గుడిమల్కాపూర్ కార్పొరే టర్ దేవర కరుణాకర్ దశదిన కర్మ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఆదివారం గుడిమ ల్కాపూర్ డివిజన్ గ్రీన్‌హౌస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్రి శశిధర్‌రెడ్డి, ఫెరోజ్‌ఖాన్, బీజేపీ జాతీయ నాయకులు మురళీదర్‌రావులు పాల్గొని దేవర కరుణాకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన బీజేపీ పార్టీకి, పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నగర కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలతో పాటు దేవర కుటుంబ సభ్యులు, అభిమానులు, కార్వాన్, నాంపల్లి నియోజకవర్గాలకు చెందిన అఖిల పక్ష నేతలతో పాటు వివిధ కులసంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రవాణాశాఖ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలి

సికింద్రాబాద్, జనవరి 22 ప్రభాతవార్త : ఆటోరిక్షా డ్రైవర్స్ యూనయన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఈనెల 24న జరుపతలపెట్టిన రవాణాశాఖ కమిషనర్ ఖైరతాబాద్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని ఆటో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఉమర్‌ఖాన్ కోరారు. సికింద్రాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు నెల రోజులు నుండి ఆర్టీఏ కార్యాలయాలలో ఆటో డ్రైవర్‌లకు సంబంధిం చిన పనులు స్తంభించాయని, పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఆటోలు కొనుగోలు చేసుకోడానికి ఉన్న స్క్రాప్ విధానాన్ని నిలుపుదల చేశారని తెలిపారు. దీంతో డ్రైవర్‌లకు తీవ్రనష్టం జరుగడంతో పాటు కుటుంబాలను పోషించుకునే అవకాశం లేకుండా పోతోందని చెప్పారు. ఇంకా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24న ఖైరతాబాద్ కార్యాలయం ముట్టడించనున్నట్లు, ఆటో డ్రైవర్‌లు ఈ కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శి ఎస్‌కె. లతీఫ్ ఇతర నేతలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి : పిడమర్తి రవి



ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేస్తున్న పిడమర్తి రవి

కంటోన్మెంట్, జనవరి 22 ప్రభాతవార్త: మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని, కంటోన్మెంట్‌లోని ప్రజలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కా రానికి తనవంతు కృషిచేస్తానని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పో రేషన్ మాజీ ఛైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. సంక్రాంతి సందర్భంగా కంటోన్మెంట్‌లో నిర్వహించిన ముగ్గుల పోటీల విజేతలకు ఆదివారం పిడమర్తి చేతుల మీదుగా బహుమతులు ప్రధాన చేశారు. ఈ సందర్భంగా పిడమర్తి మాట్లాడుతూ ఇక నుంచి కంటోన్మెంట్ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ పి.ఎస్. ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ జేరిపోతుల సాయన్న, ప్రతినిధులు కనకన్న ముదిరాజ్, లక్ష్మక్క, విజయ్, ఇందిరా, రాఖేశ్, సన్నీ, అస్గర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలి



సాధ్వి విభానంద్‌గిరిని స్వాగతం పలుకుతున్న దృశ్యం

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : సమాజంలోని ప్రతీ వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని సాధ్వి విభానంద్ గిరిజీ అన్నారు. హైదరాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అశోక్‌ఫౌండేషన్ అధ్యక్షులు ఫంకజ్ కుమార్ ఆధ్వర్యంలో సాధ్వి విభానంద్ గిరికి స్వాగతం పలికారు. రమేష్ అగర్వాల్, అనూప్ అగర్వాల్‌తో పాటు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## టిపిసిసి ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు



రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన పాతబస్తీ కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మాణిక్‌రావు ఠాక్రేను ఆదివారం గాంధీభవన్‌లో టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ జి.నిరంజన్ ఆధ్వర్యంలో పాతబస్తీకి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, టిపిసిసి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ సభ్యులు పులిపాటి రాజేష్ (రాహుల్) కలిశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో అంధ ఉపాధ్యాయులకు ప్రాధాన్యత కల్పించాలి

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులలో అంధ విద్యార్థులకు ప్రాధాన్యత కల్పించాలని విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. హైదరాబాద్ పాతబస్తీ దారుషిఫాలోని అంధుల పాఠశాలలో ఆదివారం విజువల్లీ ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అసోసియేషన్ ప్రతినిధులు అంధ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస యలపై తీర్మానం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యా బదిలీలు, పదోన్నతులలో అంధ ఉపాధ్యాయులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని, అంధ ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలని, అంధ ఉద్యోగుల విషయంలో బదిలీల కోసం రెండు సంవత్సరాల సర్వీస్ పరిమితిని తొలగించాలని, రాష్ట్ర ప్రభుత్వం 11వ పిఆర్‌సీని పకడ్బందీగా అమలు చేయాలని, అంధ ఉద్యోగలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులతో సమానంగా వేనతంతో కూడిన స్టడీ లీవ్‌ను ఇవా వ్వలని కోరుతూ సమావేశంలో తీర్మానం చేశామని విసిఇఎ హైదరాబాద్ శాఖ అధ్యక్షులు మహ్మద్ షరీఫ్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి రాజేష్, అసోసియేట్ ప్రెసిడెంట్ కనక భూషణ్, ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్, జనవరి 22 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 23వ తేదీ సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటలు వరకు పాతబస్తీలోని నయాపూల్, మదీనా, పటేల్ మార్కెట్, రికాబ్ గంజ్, బిజె మార్కెట్, ఫత్తర్ గట్టి, కుడా స్టేడియం, సిటీ కళాశాల, చేలాపుర, మూసాబౌలి, హుస్సే నీఆలం, దారుషిఫా, పురానీహవేలీ, ఛత్తాబజార్, దివాన్‌దేవిడి, గుల్జారాహౌస్, సిటి సివిల్ కోర్టు, ట్రిబ్యునల్ కోర్టు, అలీజాకోట్ల, ఎతెబార్ చౌక్, గురానాగల్లీ, కాలీకమాన్, పంజేషా తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు. నంది ముస్లాయిగూడ, ఎస్‌పి నగర్, మారుతి నగర్, అత్తాపూర్, రాంబాగ్ ప్రాంతాలలో సోమవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటలు వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఆయన తెలియజేశారు.

### పెండింగ్ పనులు త్వరలో పూర్తి చేస్తాం : సిఈఓ మధుకర్ నాయక్

కంటోన్మెంట్, జనవరి 22 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో కొనసాగుతున్న కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, వాటిని తిరిగి మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు చేపడుతామని బోర్డు సిఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డితో కలిసి బోయిన్‌పల్లి, బొల్లారం, కార్ఖాన ప్రాంతాల్లో అర్ధాంతరంగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను సిఈఓ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ఇంజనీర్లు గోపాలక్రిష్ణ దాస్, ఫణికుమార్, ఉమా శంకర్ పాల్గొన్నారు.

## సంగీతం నాట్యంలలోనూ భారతీయత ఇమిడివుంది

### తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి




సభలో ప్రసంగిస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి, గౌరీశంకర్, మామిడిహరికృష్ణ, దీపికారెడ్డి తదితర అతిథులు

రవీంద్రభారతి, జనవరి 22 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సంగీత నాటక అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో విశ్వవ్యాప్తంగా పేర్గాంచిన ప్రముఖ సంగీత కళాకారులచే వైభవోపేతంగా గత రెండురోజులపాటు రాత్రి సంధ్యారాగంతో వీనులవిందు చేసిన ప్రతిష్టాత్మక సుస్వర రాగోత్సవం-2023 ఈరోజు ఆదివారం ఉదయం 10గంటల నుండి ప్రముఖ వీణా విద్వాంసురాలు ఈమని లలితాకృష్ణ, గాత్రసంగీత విద్వాంసురాలు డి.ఎస్.వి.శాస్త్రి, హవాయియన్ గిటార్‌లో హిందూస్థానీ సంగీత విద్వాంసుడు జైవంత్ నాయుడు, ప్రఖ్యాత గాత్రసంగీత విదుషీమణులు సంగీత సిస్టర్స్ రాజ్యలక్ష్మి, సంగీతకళ గాత్రకచ్చేరి ప్రదర్శనలు ఉదయరాగంలో కర్ణమనోహరం హృద్యంగాసాగి 3రోజుల సుస్వర రాగోత్సవం-2023 విజయవంతంగా ముగిసిన కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సంగీతం, నాట్య కళల్లోనూ భారతీయత ఇమిడి ఉందని, నేటితరానికి చిన్నప్పటి నుండే ఈ కళల్లో అభిరుచిని ప్రోదిచేసేందుకు సంగీత నాటక అకాడమీ ఛైర్‌పర్సన్ దీపికారెడ్డి తలపెట్టి చేస్తున్న కృషిని అభినందించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర మ్‌న్ జూలూరి గౌరీశంకర్ సాహిత్యం, కళలను పాఠశాల విద్యార్థులకు పరిచయం చేసేవిధంగా త్వరలో భృహత్ కార్యక్రమాలను నిర్వహించబోతున్నట్లు ప్రకటించారు. ఆధునిక కాలంగా మృగాలు మారుతున్న మానవులను మనుషులుగా మార్చేశక్తి కేవలం కళలకే ఉందని అభిప్రాయపడుతూ నేటి ఉదయరాగం హృదయరాగంగా ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి దేశపతి శ్రీనివాస్ అభివర్ణించారు. రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు, సుస్వర రాగోత్సవం-2023 నిర్వాహకురాలు దీపికారెడ్డి అకాడమీ దసరా పండుగ సందర్భంగా దేవి వైభవం పేరుతో నృత్యరూపకాలను, సంక్రాంతి పండుగకు సుస్వర రాగోత్సవం పేరుతో జాతీయ అంతర్జాతీయస్థాయిల్లో పేరొందిన ప్రముఖ విద్వాంసులచే గాత్ర వాద్య కచ్చేరీలు విజయవంతంగా నిర్వహించామని, ముస్ముందు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు విస్తృతరూపంలో జరుప తలపెట్టినట్లు పేర్కొంటూ ఈ 3రోజుల సుస్వర రాగోత్సవాన్ని విజయవంతమైనందుకు ఆనందోత్సాహాలను వెళ్లబుచ్చారు. చివరిగా ఈనాటి ఉదయరాగంలో పాల్గొన్న కళాకారులను మంత్రి సబితా ఇంద్రారెడ్డి తదితర అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



అడ్డగుట్టలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మాజీ మేయర్ బండ కార్తీక తదితరులు

అడ్డగుట్ట, జనవరి 22 ప్రభాతవార్త: బిజెపి మెడికల్ సెల్ తెలంగాణ విభాగం సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకుడు మద్దెర్ల శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఆదివారం 2వ రోజు నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాని ౖ గ్రేటర్ మాజీ మేయర్ ముఖ్య అతిధిగా హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా బండ కార్తీక మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. 2 రోజుల పాటు అడ్డగుట్ట లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన మద్దెర్ల శ్యామ్ సుందర్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాయిబాబా, ఆర్.నందు, కె. మహేందర్, నరేందర్, హంసరాజ్ పాల్గొన్నారు.

## కురుమనగర్ సమస్యలు పరిష్కరించాలి



ఉప్పల్ కురుమనగర్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బేతికి వినతి పత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్‌హిల్స్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు స్థానికులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ కురుమనగర్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా అరికట్టాలని విన్నవించారు. ఈ కార్యక్ర మంలో కాలనీ సంఘం నేతలు రేవు కృష్ణయ్య, బి.అబ్బయ్య, నోముల మైసయ్య, బాలగోని శ్రీనివాస్, నరసింహాగౌడ్, సుధాకర్, కుమార్, ప్రభాకర్, పెంచలయ్య పాల్గొన్నారు.

## జిల్లెలగూడ రెడ్డి సంఘం అధ్యక్షునిగా చల్లా ప్రభాకర్‌రెడ్డి

సరూర్‌నగర్, జనవరి 22 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడ రెడ్డి సంఘం నూతన అధ్యక్షునిగా చల్లా ప్రభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లెలగూడలోని బృందావన్ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పెద్దలు మాజీ జడ్పీటిసి జిల్లెల నరేందర్‌రెడ్డి, కెఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ కొత్త మనోహర్‌రెడ్డి, కార్పొరేటర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల రవీంద ర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి పోరెడ్డి భాస్కర్‌రెడ్డి, చల్లా బాల్‌రెడ్డితో పాటు సంఘం సభ్యుల సమక్షంలో సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలి

### రాష్ట్రంలో అన్ని జిల్లా కలెక్టరేట్లు, తహాశీల్దార్ కార్యాలయాల ముట్టడి : ఆర్ కృష్ణయ్య



ప్రసంగిస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

చిక్కడపల్లి, జనవరి 22 ప్రభాతవార్త: బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్లను, తహాశీల్దార్ కార్యాలయాలను ముట్టడించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలో ఆయన మాట్లాడురు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజి, రాష్ట్ర బీసీ యువజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీలం వెంకటేష్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు జి.అనంతయ్యతో పాటు ఇతర బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు. 16 బీసీ సంఘాలతో కలిసి ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ మైనారిటీ విద్యార్థులు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు రూ.3,500కోట్లు చెల్లించాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ ఇంటర్ తదితర కాలేజీ కోర్సులు చదివే బీసీ, ఈబీసీ విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, కళాశాల విద్యార్థులకు సంవత్సరానికి రూ.20వేలు స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలని, ఇంటర్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.1800 నుంచి రూ.15వేలకు పెంచాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కళాశాల హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జిలను నెలకు రూ.1500 నుంచి 3వేలకు, పాఠశాల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100 నుంచి రూ.2వేలకు పెంచాలని, విద్యార్థులకు 300 కళాశాల హాస్టల్స్ కొత్తగా ప్రారంభించాలని డిమాండ్ చేశారు. బీసీలకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బీసీ గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని, దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థులందరికీ 20లక్షల 'స్టైఫండ్' మంజూరు చేయాలని, బబీసీ కళాశాల హాస్టల్‌కు, బీసీ గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ఐఐటి, ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలుచే యాలని డిమాండ్ చేశారు. బీసీ స్టడీ సర్కిల్ బడ్జెట్‌ను రూ.200కోట్లకు పెంచాలని, అన్ని పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వాలని, 'బీసీ బంద్' పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి రూ.10లక్షలు మంజూరు చేయాలని, జూనియర్ న్యాయవాదులకు ఇచ్చే స్టైఫండ్ నెలకు రూ.1000 నుంచి రూ.10వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.

## 'ఆధ్యాత్మిక దారుల్లో చార్‌ధామ్ యాత్ర' గ్రంథావిష్కరణ



గంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ ఎన్.గోపి, చిత్రంలో ఓలేటి పార్వతీశం తదితరులు

చిక్కడపల్లి, జనవరి 22 ప్రభాతవార్త: ఉస్మానియా పిజీ ఫ్రెండ్స్ ఆధ్వరనయంలో కూరెళ్ళ పద్మాచారి యాత్రా రచన 'ఆధ్యాత్మిక దారుల్లో చార్‌ధామ్ యాత్ర' గ్రంథావిష్కరణ కార్యక్రమం ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రఘు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్యఅకాదమి పురస్కారగ్రహీత, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ ఎన్.గోపి హాజరై పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం, ఆత్మీయ అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య సూర్యధనంజయ్, యాత్రా చరిత్ర తొలి సిద్దాంత గ్రంథకర్త డాక్టర్‌మచ్చ హరిదాసు పాల్గొనగా ఈ పుస్తకాన్ని కరీంనగర్ అదనపు కలెక్టర్ జి.శ్యామ్‌ప్రసాద్ లాల్‌కు అంకితమిచ్చారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకృష్ణ, అసిస్టెంట్‌ప్రొఫెసర్ డాక్టర్ తత్వాది ప్రమోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ యూనివర్సిటీలు, వసతులపై అవగాహన ఉండాలి: తీగల కృష్ణారెడ్డి



సదస్సులో ప్రసంగిస్తున్న తీగల కృష్ణారెడ్డి

సరూర్‌నగర్, జనవరి 22 ప్రభాతవార్త: విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని ఆసక్తి చూపే విద్యార్థులు ముందుగా అక్కడి యూనివర్సిటీలు, సదుపాయాలపై అవగాహన కలిగి ఉండాలని టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్, మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి సూచించారు. మీర్‌పేట్ మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో విదేశాల్లోల ఉన్నత విద్యను చదువుకోవాలని కోరుకుంటున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు అవగాహన కోసం ఆదివారం పలువురు విద్యా ప్రముఖులతో ప్రత్యేక సెమినార్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ సిఇఓ బృందం విద్యార్థులకు ఈ సదస్సులో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం తీగల మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించదలచిన విద్యార్థులు సరైన యూనివర్సిటీలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియాకు చెందిన విద్యా సంస్థ సిఇఓతో పాటు డాక్టర్ సత్య శుక్వల, గిరిజ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### దశలవారిగా సమస్యల పరిష్కారం : బన్నాల గీత

ఉప్పల్, జనవరి 16 ప్రభాతవార్త : చిలుకానగర్ డివిజన్‌లో దశలవారిగా సమస్యలు పరిష్కరిస్తామని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం డివిజన్‌కు చెందిన పలువురు కాలనీ సంఘం నేతలు కార్పొరేటర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చిలుకానగర్‌లో కురుమ సంఘం సమస్యలతోపాటు, న్యూరాంనగర్‌లో పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని విన్నవించినట్లు తెలిపారు.

## త్రివేదిని మర్యాదపూర్వకరంగా కలిసి సత్కరించిన మహాలక్ష్మీరామన్‌గౌడ్



హైదరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లోని కెఎంఐటిలో శంకర్ జాగారణ్ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు, బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సుధాంశు త్రివేది విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన్ని కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, మహేష్, జైస్వాల్, మల్లేష్, శేఖర్, నరేష్, సాయి, శారద, బిందియా, పూజ, పద్మజ, శ్రీనివాస్, రణదీర్, కేఎంఐటి సభ్యులు జస్టిస్ నరసింహారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి , నితిన్ తదితరులు పాల్గొన్నారు.

### ఆటోడ్రైవర్ అదృశ్యం

పేట్‌బషీరాబాద్, జనవరి 22 ప్రభాతవార్త: ఇంటి నుంచి ఆటోనడపుకుంటూ బయటకు వెళ్ళిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... భార్యభర్తలు మోహన్, సత్య 3సంవత్సరాల క్రితం నగరానికి వలస వచ్చి మోహన్ ఆటో డ్రైవర్‌గా, భార్య సత్య ఇంటి పనులు చేసుకుంటూ సుచిత్ర బ్యాంక్‌కాలనీలో జీవనం సాగిస్తున్నారు. ప్రతి రోజు లాగే ఈనెల 19న సాయంత్రం ఆటో నడుపుకుంటూ బయటకు వెళ్లిన మోహన్ రాత్రి అయినా ఇంటి రాకపోవడంతో భార్య మోహన్‌కు ఫోన్ చేయగా ప్యాసింజర్‌ను డ్రాప్ చేసి వస్తానని చెప్పి రాలేదు. మరుసటి రోజు ఉదయం మళ్ళీ ఫోన్ చేయగా పద్మజ అనే మహిళను డ్రాప్ చేసి వస్తానని చెప్పి ఫోన్ కట్ చేశాడు. ఎంతసేపటికి మోహన్ రాకపోడంతో పద్మజ అనే మహిళ ఇంటికి వెళ్ళి వివరాలు అడుగగా బి.పి డౌన్ అయిందని తెలిపడంతో మరల ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ అని వచ్చింది. దీంతో ఆందోళన చెందిన సత్య భర్త మోహన్ కోసం చుట్టు పక్కల, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మధురాచారి



రాణా ప్రతాప్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన మధురాచారికి నియాయక పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారులు

యూసుఫ్‌గూడ, జనవరి 22, ప్రభాతవార్త : ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే బస్తీ ఎన్నికల్లో భాగంగా రాణా ప్రతాప్ నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు ఆదివారం జరిగాయి. బస్తీలో మొత్తం 217ఓట్లు ఉండగా 207 ఓట్లు పోలయ్యాయి. అమీర్‌ఖాన్‌కు 31 ఓట్లు పోలవ్వగా మరో అభ్యర్థి మదురాచారికి 113 ఓట్లు పోలయ్యాయి. మరో అభ్యర్థి శివకు 63ఓట్లు పోలయ్యాయి. 50ఓట్ల మెజారిటితో మధురాచారి రాణా ప్రతాప్‌నగర్ బస్తీ అధ్యక్షునిగా గెలుపొందారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు మధురాచారి మాట్లాడుతూ తనపై నమ్మకంతో బస్తీ ప్రజలు ఓట్లు వేసి, రెండోసారి కూడా గెలిపించారని బస్తీలోని సమస్యల పరిష్కారా నికి స్థానిక ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు, కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ వివిధ శాఖల అధికారుల, ప్రజల సహకారంతో ముందుకు వెళతామని పేర్కొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను విరివిగా ఏర్పాటు చేయాలి



వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న చిగిరింత పారిజాత

సరూర్‌నగర్, జనవరి 22 ప్రభాతవార్త: ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బడంగ్‌పేట్‌లుఒని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. పేద, మధ్య తరగతి ప్రజల కోసం బడంగ్‌పేట్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను మేయర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్:రెడ్డి, కార్పొరేటర్లు గౌర రమాదేవి శ్రీనివాస్, పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, రాళ్ళగూడెం సంతోష శ్రీనివాస్‌రెడ్డి, బండారి మనోహర్‌తో పాటు అమృతానాయుడు తదితరులు పాల్గొన్నారు.

